స్కెచ్

న్యాయం కొట్టివేసింది

— చందు సుబ్బారావు

"ఏదేవుడో, దేవతో అతల్లి పడుకునే జొరబడుండాలా...మీకన్నుకు మరీ - అన్నేయం ఏదెల్లకాలం ఆగిపోద్దింపే. టక్కోట్టి, దివ్యగాడ్డి ఓ తల్లి కాకపోతే ఓ తల్లి...మాతల్లులు లేకపోతే - దరిమం ఎసకడితే కలికాలం బగుసు మండిపోద్ది. అట్టగయితే ప్రుట్టినేసినాడికి గుండెల్లో కలట్టు మన పోద్ది. అందుకే ఎవో రూపంలో మేలు సేయుతుంటాడు. నేనుంటే అడాకాపోతే నాలోబోడికి 'నాదా నాయనా' అని ఎయ్యి రూపాయలు నేతుల్లో ఒయ్యటానికి సర్కారోళ్ళకు మతిలోయిందేంటే..."

రామీద పడుకున్న చంద్రయ్య పట్టపనిరి మరీ అన్నాడు, తల కింద చేతిని సుపుపు చేసుకుని. దగ్గరగా వెన్నెట్లో తిండి తింటున్న నాగమ్మ అంటుకుంది.

"అవునుగానీ- నిజమేనా - ఒట్టి ఎరియణి నేని. గాలిపిన్న కబుర్లు సెబుతుణ్డానా."

"ఓసి. మా దర్వేడు నాయాల. సెబుతుంటేనీగ్గూడా. ఏలు ముద్రేసి నా నంగేసే ఏగాకోలామేంటి. పేరాలు తీసేయగలవది. నేనాడుతొనముం. నవ్వులాటేంటే..."

"ఏగాని లేనోళ్ళకన్నే ఆళ్ళెట్టా రావట్టుకుంటుంట - దివ్యాలోళ్ళకి, జటకాలోళ్ళకి లుతైమణిసా. ఈ ఎట్టాకీరు తగ్గరూ...అయినా అల్లెట్టా యి తన్నాయి. అసలు నాయకురాలు ఆసుమణినేనంటగా..." ముద్ద నోట్లో వేసుకుంది...

"అవునే నెపురూగారవి అవుద్దిన వోట్లకి ఎజనాడ రాలా-అల్ల...ఆయన కుమారుతే నంటే... దీన్లకిటుకొక బుంపంటలేవే... యూనేను లీడ్సుడిగాను..." చంద్రయ్య ప్రక్కకు తిరిగి చేయిమీద తల పెట్టాడు.

"...అల్లా ఆమె అప్పుల్తిత్తం అంట - కూలీకలిని కూడాగట్టుకోటానికే నంటే .. ఈ సుట్టిన ఆమె ఎగ్సార్టీ గూపాళ్ళు ఆమెను తోసినారెయిపోయినారంట. అల్ల ఇట్టగా దిని ఆమె కూడుగుడ్డ లేని జనానికి వారే యిల్లిడా తలో ఎయ్యి. ఇండో - ఎద్దో కొనుక్కుంట్రుట. అల్లంతా ఇటు మల్లి పోతదు అని ఈ పద్దవాడి ఎత్తేసిండుట..."

"ఎటో, రెపోమాహోఒచ్చి నెత్తిన కూపోడు గందా - కక్కు ఇయ్యి అని - అందులో సర్కారోడు - కేసు ఉనాయించితే అడ్డ మే లేదు" అనమానం పెళ్ళబుచ్చింది నాగమ్మ. "సర్కారోడి దెబ్బ సవాలక్షార్లు రుచి చూచింది నాగమ్మ. చంద్రయ్య రిక్షా మూడో జాంకోసారి లైటారిపోయిందని 'పేపను' కెళుతుంటిది మరి :

"...లేదులెయ్యే. ఇర్వ స్తలం మూడు వెంట్లు సెక్యూరిటీ దానేసుకున్నాను..."

"ఇదికాత్తా పోయినజ్యోవ్. నీ బతుక్కి నివ్వేటూ పంపాయింద లేదు నీ అయ్యి పుణ్ణెనూ అని గోసిపాతంత నీడిచ్చి పోణు

"ఒసి పొయ్యే పిచ్చిదానా ... ఏడకిరోద్ది. అదుగో ఆ ఎయ్యి నెయ్యి కందాల. సొంత రిచ్చా ఎక్కెయ్యాం."

దగ్గరగా ఆరిగి. ...

"సొంతరిచ్చా ఎక్కితే ఓడ్రుకు గిచ్చేది గిచ్చేది ఉండదే వచ్చినదొచ్చినట్టు జేటులో నగండే" ...

"ఉహ్-నతే—కొడుకు పేర సోమలింగం అంట ... వమలు. వద్దోడుపాలా" అని విని లించుకొని లోనకెళ్ళింది నాగమ్మ. చంద్రయ్య చందమామకేసి చూచాడు.

"నాయాలుకాను. వచ్చిన మూడు రూపాయల్లో రెండుణ్ణర ఓడ్రుసేతిలో అడ్డబోయ్యాలంటే వేణం పికిపోతాది. తొక్కితొక్కి పిక్కలన్నీ దోలుమేగాని ఎదవది వాచ్చిం దొచ్చినట్లు నోటికి రాకపోయే ఎన్నాళ్ళని ఎదవజతుకు. సొంతరిచ్చా కొసేసియ్యాలా... చక్కరం తిరాలా.

అప్పులు దీసితప్పగొయ్య. అద్దె మారాం లేకపోతే రిచ్చావాడికి సెయ్యనిండా దబ్బులు గాదంట! రోజూ చిళిమాకెతే మాత్రం తడుగుద్దేంటి. అదిది బోలెడు పూలిచేతే మాత్రం కొత్తుల్కొ. జమా. సొంతరిచ్చా అన్నం కతిజుల్రోడ్ మాత్రం సి పెంటు రోడ్డుమీద లెక్కెంటి? అపలీగా లాగి పారేద్దు- ఇంతికి కళిసిరావాల. ఇన్నాళ్ళు అదిలేకెగా ఎనకాడె బోయింది

ఓరిదాయో! బరింపలేకపోతిమి గంద ఓడుగారి రేటు - యీనెనంటూ ఒకటుండ బట్టిగాని అమ్మో...మేస్తిన్న పూటద్దె ఎవి రూపాయలంటే మాత్రం దిక్కెడవంట.

రోజంతా సెమట గారితే రూపాయి మిగలకపోయె. ఏదికి లేయియ్యన్నీ సొంత రిచ్చా! సొంత రిచ్చానే!!

నాగమ్మ బయట కొచ్చి మళ్ళీ ఆసటం ప్రారంభించింది.

"ఐనే నాగులూ. రాసుదాను కంటెపే రిచ్చా ఏహొందలే కండా, తతిమా మూడొంద లేంటి నేదారే గొలుసుసేయిద్దాంటే మెళ్లోకి."

"ఏనే నీ కల్లు మండ. దబ్బు నేతిలోకే లానేకదోయి. కొడుకుపేరెడతాం టివి నాల్గే మణిరో. గొడుకు సేయిస్తాడంట. నట్లు నీ తెత్తానన్లా ఐంటా నయ్యం, 'బాగా!' అని మూర్గింది వ్యంగ్యంగా నాగమ్మ.

మౌనంగా పూరుకున్నాడు చంద్రయ్య. నాగమ్మకు మ్రింగివేసేటట్లు చూసి నీళ్లు నమిలాడు. బావమీద చంద్రయ్య బాధ చూసి నాగులు ముద్ద గుటుక్కున మ్రింగింది. చంద్రయ్య చేయిబాచి నాగులు పైటలాగేసు.

"హవ్వ - పట్టపగల్లాగుంది ఎ మెల్ల. రోడ్డుమీద కొంప - నవ్వోరేపడు..." లేచి లోనికి పోయింది నాగులు.

కొద్దిగా నవ్వుకున్నాడు చంద్రయ్య.

నాలుగు రోజులు గడిచాయి. చంద్రయ్య నెపురూగారి కూతుర్ని బలవరిచే పూరెగింపు లోకి ముందు నిలబడి మరి కేకలేశాడు.

'బేంకులు సర్కారోడి సేతికింద ఉండా లంటే ఉండాలని' జేబుకొట్టి మరి ఇంటి కొచ్చాడు. పర్నాడు యీనేసు లీడర్సు కడ

అనురాగాల హద్దులు

గంటి వెంకటరమణ

పేజీలు 230 : వెల రు. 5/-

నవజ్యోతి పబ్లికేషన్స్, విజయవాడ-2

సంఘం కట్టుబాట్లు, సంఘంలో జీవించే అందరి సౌకర్యార్థం రూపొందించబడుతాయి. ఆర్థికంగా యిబ్బందిని పడుతున్న వాడు కట్టుబాట్ల పేరుతో ప్రతిష్టకోసరకు ప్రాకులాడటం వల్ల అధాను పాలౌతాడు.

అనురాగాల హద్దులు అనే నవలలో, అడపిల్లలతో సంఘంలో నగుబాట్ల పాలు కాకుండా జాగ్రత్తపడే ఒక పేద బ్రాహ్మణ కుటుంబం యిబ్బందులను రడయిత్రి పేర్కొన్నారు.

కుచేల సంతానంతోపాటు కలివంద్రులు సంపాదించిన కుటుంబరావాన్ని మోస్తున్న జ్యేష్ఠుడు భాస్కరం, పెళ్ళికెదిగిన సుజాత, రాధ అనే చెల్లెండ్రు, సరదాలయుక్తుడైన తమ్ముడు ప్రభాకరం, ఇదీ ఆ కుటుంబ పరిస్థితి.

శేషాద్రితో సుజాత, మొదటిప్రేమికుడితో తరువాత రామ్మోహన్‌తో కాలం గడిపిన రాధ, ఉంపుడుకత్తెగా వెళ్ళిపోయిన ప్రభాకరం, వీరంతా "ఖర్చుభస్మ" లైనారు.

కాను అనుభవిస్తున్న దారిద్ర్యం కన్నా తన తోబుట్టువులు తెచ్చిన కలవంపువంపుసంపు ముందు నోస్తున్నుగా నిలువ వలసి వచ్చినందుకు భాస్కరం ఎక్కువ బాధపడుతాడు.

ఇది నవలా సంగ్రహ స్వరూపం. నవలా రచనకు తీసుకున్న భూమిక మెచ్చుకోదగ్గదే. కాని దానిని తగు విధంగా ప్రణాళిక చేయటంలో రచయిత్రి విఫలమయ్యారు. ఈ నవలలో అక్కడక్కడ కనిపించే ఈ వర్ణనలు చూడండి.

రాధ చెప్పుకు, మనకూ భాస్కరంచుట్టూ పరిభ్రమిస్తున్నాయి...

అందరి చూపులూ ఆ శవయాత్రపై పరిభ్రమిస్తున్నాయి...

తనువూ మనసూ శవరాం చుట్టూపరిభ్రమిస్తూంటే...

రామ్మోహన్ చూపులు రాధచుట్టూ పరిభ్రమించాయి.....

సంభాషణల్లో, ఇందులో ఎక్కువభాగం ప్రేయసీ ప్రియులు సంభాషించుకునే పద్దతులు చూడండి.

ఆంగోయ్ ఇప్పుడు నీకేంతక్కువ చెప్పలేయ్. ఎప్పుడు వస్తావోయ్ తలే అందంగా వున్నాలోయ్. నువ్వొ యేడవకోయ్ ఒక్కసారి రావోయ్. యెరగవుపోయ్. ఇటువంటి ప్రయోగాలు రచనలోని పటుత్వాన్ని దెబ్బతీశాయి.

విశ్వేశ్వర్ ఒక సందర్భంగా రాధను ఓదార్చుతూ తన మనసు మారటానికి, రాధ అదృష్టంతో లంకెపెట్టాడు ఈ పుటన అతి పేలవమైనది.

దళారిక, శకారిక రచనల చేయాలని రచయిత్రి ప్రాకులాడి తత్ఫలితంగా రాలు రిక్షాలు తయారు చేయటంకన్నా మంచి పేరు ఒక్కటే పాఠకులకి అందిస్తే మంచి నేవచేసిన వారౌతారు.

—మునగాల జనార్దనరెడ్డి

ఓ లెనిన్

— వై.వి. ఎల్. ఎన్.శాస్త్రి

ఓ లెనిన్ :

రష్యాలోని ప్రత్యూష కిరణమా !
తిమిరంలో దీపం వెలిగించి,
నిస్పృహలో ఆశ రగిలించి
ఆనందతోటి హృదయాల
కలిడి పల్లవింపచేసి ;
సుదూర తీరానికి నైతం
క్రాంతికిరణం సారించి-
నిశ్చయంగా విప్లవ్రిమించావు !
నింగిగా మా మనసుల్లో నిలిచావు !
ఎక్కడో బూతలస్వర్గం వెలిసిందని-
రెక్క తెగిన జవం-జీవం కోల్పోయిన
కోట్లాది మానవాళికి
అక్కడ మళ్ళీ ఆశలహొనులు,
మొలకలేస్తాయని-
నిన్నాను ! నింటున్నాను !
అంచేతో పైకుంఠంచూసి-
అరచుకిలు లేవంటూ,
తరతరాల, తారతమ్యాలతో ;
శ్రమజీవులని. స్వేచ్ఛయ్యి
రోమయాజులని-
అడుక్షణం అధఃపాతాళానికి
త్రొక్కాలని, నొక్కాలని;
కుతంత్రాల 'మంత్రాంగం' చేస్తున్న;
మా 'మ్రుతుల'కి ;
మింటినుంతెనా,
పంట బట్టించు -
పిర్ర, పిల్ల విపత్తుల
ఒక్క క్షణమైనా విస్మరించి;
సమస్వర భయోద్విగ్న
వాతావరణాన్ని ఛిన్నభిన్నంచేసి;
తమస్సు నిండిన తప్పుదారిపిడిసి;
అణ్ణాపేరిటమైన అడబోయిన
కిరణాలలో ప్రభవించి కమ్మని-
ప్రజాశతం చేసుకొనుని.
మింటినుండైనా
ఒక్క క్షణం,
ఒంట బట్టించు !
స్వార్థాల గర్భజాలు
యథాతథంగా తెలుగాడుతూ-
దాబందులవంటి కొమందులు
రాజ్యాలేలుతున్న తరుణంలో-
అందనాయకులు మందునిలిచి
అధోరోదాలకు
ఎత్తకాలుచేస్తున్న సమయంలో-
ఓ లెనిన్ !
రష్యాలోని ప్రత్యూష కిరణమా !
జగమంతా జమవుతోంది
నీకు శతజయంతి !
ఇలాతలమంతా అర్పిస్తోంది
ఇనుపడిందిన నీ కీర్తికి నివాళి !

గ్రంథ సమీక్ష

ఆధునిక సాహితీ విమర్శకుడు డా. కట్టమంచి రామలింగారెడ్డి ప్రసంగాలు-వ్యాసాలు

(ఆంగ్లం) రు. 2.50

ప్రచురణ : నెల్లూరు ప్రోగ్రెసివ్ యూనియన్

యల్. సి. హార్ట్ (టోనీహార్ట్) నెల్లూరు-1

ఈ చిన్నపుస్తకంలో ప్రఖ్యాత ఆధునిక విమర్శకులు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారి నాలుగు వ్యాసాలు (ప్రసంగ వ్యాసాలతోసహా) వున్నాయి. ఆ నాలుగు వ్యాసాల శీర్షికలు ఇవి :

1. వేమన, 2. వీరేశలింగం, 3. ప్రాక్పట్టు దేశాలలో నాటకం, 4. కన్యాశుల్కం

కట్టమంచివారి సమకాలిక విమర్శకులు చాలామంది పై అంశాలపై విమర్శ రాసిన వారున్నారు. అయితే ఈయన విమర్శలోని ప్రముఖగుణం ఆధునికత్వం. ఆయన సమకాలిక విమర్శకులేమో ప్రధానంగా క్లాసికల్ అప్రోచ్‌తో విమర్శించారు.

మొదట వేమన కవిత్వంపై ఈయనరాసిన విమర్శనుగూర్చి పరిశీలిద్దాం.

వేమన కవిత్వాన్ని గూర్చి రాళ్ళపల్లి దగ్గర్నుంచి శ్రీ శ్రీ దాకా ఎంతో మంది విమర్శనలు రాశారు. కానీ వీరెవరి విమర్శలోనూ సమగ్రత్వం వున్నట్టు కనబడదు.

ఉదాహరణకు, రాళ్ళపల్లి వారు వేమన కవిత్వంలోని హాస్యం గూర్చి ఎక్కువగా ప్రస్తావించారు. కానీ వేమన కవిత్వంలో వున్నది హాస్యం కాదు: వ్యంగ్యం.

స్థూలంగా చెప్పుకుంటే హాస్యముఖ్యంగా వినోదం ప్రయోజనంగాగలది. కానీ వ్యంగ్యం మాత్రం వివేకాన్నేకాక విజ్ఞానాన్నికూడాలక్ష్యస్తుంది. హాస్యానికిమూలం అసహజం. అంటే అసహజమైన ప్రతిదీ హాస్యాన్ని కొంత మేరకు సృష్టిస్తుంది. సర్కస్‌లో రింగ్‌మాస్టర్ చేష్టలదగ్గర్నుంచి, సినిమాల్లో ఎద్దుతాలం కిచుగోంతు పెట్టి మాట్లాడే పద్దతి దాకా హాస్యాన్ని సృష్టిస్తాయి. కానైతే ఈ హాస్యం మోటుహాస్యమా? సున్నిత హాస్యమా? అన్నది వేరేప్రశ్న. సున్నితహాస్యం చతుర సంభాషణల్లోకూడా దర్శనమిస్తుంది. బెర్నార్డ్ షా నాటకాల్లో హాస్యానికి మూలం "విట్."

వ్యంగ్యం హాస్యకారకమన్నమాట నిజమే అయినా, దానివ్యధానం, లక్ష్యంమాత్రంవేరు. కవి (లేక రచయిత)యొక్క నీతి-అవినీతిపై హేళనచేస్తేనూ, కవియొక్క చిత్తశుద్ధి, లోకంలోని అన్యాయ అక్రమాలను ఎగతాళి చేస్తేనూ, కవియొక్క జ్ఞానం - అజ్ఞానాన్ని అవహేళన చేస్తేనూ వ్యంగ్యం పుడుతుంది. గోగోల్ 'ఇన్స్పెక్టర్ జనరల్' నాటకంలోనూ, జోనాథన్ స్విఫ్ట్ గలివర్స్ ట్రావెల్స్‌లోనూ, శ్రీ శ్రీ గారి ప్రాస్త్రీడిల్లోనూ, మల్లారెడ్డి గేయాల్లోనూ మనకిదే కనబడుతుంది.

అంటే కళాకారుని అభిమత (నైతికలేదా వైజ్ఞానిక) సంపంధాన్ని అవినీతి, అల్పత్వం పైన హాస్యధోరణిగా చేసే దండయాత్రే వ్యంగ్యం.

వేమన తనపద్యాలలో పరిగ్రహిదే చేశాడు. అందుకే 'మధ్యయుగంలో మహాకవి వేమన అన్నాడు శ్రీ శ్రీ. ఆయన మాట అక్షరాలా నిజమే.

అయితే శ్రీ శ్రీ గారు వేమన పద్యాల్లో గతి తార్కిక తత్వాన్ని చూసింద బోవడం పొరపాటు అనుకుంటా. శ్రీ శ్రీ వేమన పద్యాలలోని మొదటి మూడుగీతలు, తీసివేసి కూడా యాంటీ థీసిస్‌కూడా, సింథెసిస్‌కూడా చిహ్నంగా గుర్తించారు.

న్యాయం. సత్యం. ప్రజా స్వామ్యంలాంటివి పైరూప్య భావాలు. (యూట్ స్టార్ట్ కాన్సెప్ట్స్). సామాన్య వాతకులు పైరూప్య భావాలని అంత సులభంగా అర్థం చేసుకోలేరు.

పైరూప్యభావంసారంసామాన్యపాఠకునికి అర్థంకావాలంటే ఒక స్వరూప లేదా నిర్దిష్ట (కాంక్రీట్) భావం ద్వారాకానీ, అనుభవం ద్వారా కానీ, నైరూప్య భావాన్ని పాఠకుడికి చేరవేయాలన్న దే తన్నాం కనుకుంది.

అనుభవానికోటు అతికులమనకాదు
కొంచెముండు ఉల్లి కొదువకాదు

ఈ రెండు గీతలు వదిన పెంటనే సామాన్య పాఠకునికి సంపూర్ణ అర్థం స్ఫురిస్తుంది. కారణం ఈ భావం పైరూప్యంగా వుండదేమో. కానీ వెంటనే కింది గీతలో 'కొండఅద్దమందుకొంచెమైన వుండదా' అని అంటూనే నిజమే కొండస్వరూపం అద్దంలో చిన్నదిగా వున్నా దాని అసలు రూపం గొప్పదికదా అన్న భావం పాఠకునికి తట్టుతుంది. కాబట్టి అనుభవాని వ్రదీకంలో కొంచె మందుట కొదువకాదు అని పై గీతల భావం సంపూర్ణంగా స్ఫురిస్తుంది.

ఒక్క మాటలో చెప్పాలంటే వేమన పైరూప్య భావాలకి కూడా సామాన్య భావం, లేక సామాన్య అనుభవంద్వారా తన కవిత్వంలో రూపం కల్పించాడు. అది శిల్ప సంబంధమైన గొప్ప సాధన. అంతేకానీ అందులో మహాకవి అన్నట్లు ఏ థీసిసులూ లేవు.

రెడ్డిగారు వేమన కవిత్వంలోని - నూటిగా చెప్పడం, శక్తివంతంగా చెప్పడం లాంటి కవితా లక్షణాలనూ అట్టే చెప్పక, వేమన ఆయన కవితా వస్తువునుగురించి మాత్రమే చెప్పడం రెడ్డిగారి ఆధునిక దృక్పథాన్ని తెలియచేస్తుంది. చెప్పే పద్ధతి కంత విలువుంటే, చెప్పేవిషయానికి అంతేవిలువవుంది. వస్తువుకన్నా పద్ధతికే ఎక్కువ విలువయివ్వడం పండితుల లక్షణం.

వేమన అనాటి మూఢ విశ్వాసాలని, కపటత్వాన్ని, కుహనా భక్తిని, కాలుష్యాన్ని అవహేళన చేసిన తీరునుగురించి కట్టమంచి గారు వక్కాని పమర్శ చేశారు ఈ ప్రసంగ వ్యాసంలో.

'ప్రాక్పట్టు దేశాలలో నాటకం' అన్న వ్యాసంలో రెడ్డిగారు ఆనాటి మనదేశంలోని నాటక శిల్పంగూర్చి ఇతి వృత్తంగూర్చి ఎంతో సహేతుకంగా, ఆధునిక దృక్పథంతో విమర్శించారు.

పాశ్చాత్య నాటకాలలో కథ క్రమానుగతంగా, తర్కబద్ధంగా వికసనం (డెవలప్ మెంటు) చెందుతుంది. కానీ మన నాటకాలలో కథావికసనం క్రమరహితంగా, తర్కరహితంగాఉనుగుతుంది, అన్న ఈయన విమర్శ కొంతవరకు నిజమే.

తెలుగులో హరిశ్చంద్ర, గయోపాఖ్యానం, వెగ్గెరాలు వెలికివచ్చిన కాలంలో బెంగాల్లో అమృతలాల్ దాసు, గిరీష్‌చాంద్ మొదలాంటి నాటక రచయితలు కళాఖండాలనదగిన నాటకాలను సృష్టించారన్న విషయం రెడ్డిగారెందుకో విస్మరించారు.

పోతే, పాశ్చాత్య నాటకాల్లోలాగా, మన నాటకాల్లో 'ఆధునిక జీవితం' పోటుపేసుకోకపోవటం రెడ్డిగారన్నట్లు సాహితీ విమర్శకులకు ఆలోచనీయాంశమే.

అయితే తెలుగు భాషలోని అన్ని నాటకాలలోనూ ఒక్క 'కన్యాశుల్కం' కన్పిపెడుతుంది.

ఈ పుస్తకంలో కన్యాశుల్కంపై కూడా ఒక చిన్న వ్యాసంవుంది.

శిల్పానికి సంబంధించి, పాత్రబాహుళ్యం రంగ నిస్తత్వతి మూలకూడా కన్యాశుల్కం అట్టే ప్రదర్శన యోగ్యంగావచ్చు ఈయన విమర్శ వాస్తవమే అయితే జీవితపై విధ్యాన్ని వాస్తవిక దృక్పథంతో సజీవంగా చిత్రించిన గురజాడ ఎన్నో విధాలుగా, ఎంతో మందికి గుమదేవులు, ఆ విషయం రెడ్డిగారు గమనించారు కాబట్టే కన్యాశుల్కాన్ని "ఎన్నిటోల్లున్నా కన్యాశుల్కం ఒక కళాఖండం" అంటారు.

'పిరేశలింగం' అన్న వ్యాసంలో కట్టమంచి రామలింగారెడ్డిగారు వీరేశలింగాన్ని సంఘ సంస్కర్తగా, సాహితీవేత్తగా దర్శించారు. వీరి ఈ వ్యాసాలని చదివితే, రెడ్డిగారు ఆధునిక సాహితీ విమర్శకు ఆద్యులన్న భావం తప్పక కలుగుతుంది.

ఆఖరున ఒక్క సలహా. నెల్లూరు ప్రోగ్రెసివ్ యూనియన్ వారు ఆంగ్లంలో వున్న ఈ వ్యాసాలని తెలిగించి అచ్చువేయిస్తే, తెలుగు పాఠకులకు ఎంతో సేవ చేసిన వారవుతారు.

సౌదుం రామ్మోహన్

లెనిన్ సందర్శనం

మూలం : టోహూ

స్వేచ్ఛానువాదం : — పెంటకోట వెంకటరమణ

గోర్కీ పట్టణంలో లెనిన్ యింటిలో
మహోన్నతభావుని మహామాన్యతుని
ఆజ్ఞగల చప్పుళ్ళు విన్నప్పుడు
ఒడలు పులకరించింది
ఆ మహోదయంలో ఆ మూర్తినే
కన్నప్పుడు జన్మే తరించింది.
విన్నవి శక్తితో సంపన్నుడనికి
సుదీర్ఘ పంక్తి విలువొని వుంది.
పేర్కొంటి కొంకు వదాన చేసిన
ఆ వదనంలో, కర్రదెబ్బలు అలానే వున్నాయి
లెనిన్‌కొరకు ఆకర్షితగా చూస్తూనే వున్నాయి
వారి ఆలోచనలు పెనుబలుతూనే వున్నాయి
నిజమం యెలా వరించిందో
ప్రజల భవిష్యత్తు యెలా ప్రకాశించిందో
సుఖ శాంతుల బాట యెలా యేర్పడిందో
ఆకుల గల గలలలో వినిపిస్తూనే వుంది
చెట్ల కొమ్మలలో కనిపిస్తూనే వుంది
లెనిన్ జీవించిన గమనాలో
నిశ్శబ్దం అందిపిస్తూంది
శాంత సందేశం వినిపిస్తూంది
లెనిన్ అంతిమ నిజమం
నాదించిన తుది క్షణం
నే జన్మించిన దినం. నా తెంతో ఆనందం
'కామ్రేడ్'అని ఆప్యాయంగా పిలుచుకొంటూ
అనుదినంతో ఒకరి కొకరు సహాయపడుతూ
దోపిడీలేని సమాజంలో జీవించే మహాభాగ్యం
సోవియట్ బోర్డుల సౌభాగ్యం
అదృష్టమేద అదారపడి దివుని ధ్యానించే
దురదృష్టపు రోజులు అంతరించాయి
లెనిన్‌తో అదృష్టపు రోజులు అవతరించాయి
లెనిన్ ఆలోచనా మందిరం నెట్లు ఎక్కాను
నెట్లు పైని లెనిన్ అడుగు జాడలు చూశాను
మారోనో వారి పాదాల జాడలు
మా హృదయాలలో ముద్రితమైనాయి
ఆనందంతో ఉప్పొంగి పొంగాయి
ఆ గది ఎంత ప్రకాశంగా వున్నది
లెనిన్ రూపచిత్రణంత గంభీరంగా వున్నది
పుస్తకాలు యెదుట చూస్తున్నవి
ఏ కథలు వినాలనిస్తున్నవి
మూలోన్ ముఖ చిత్రపు క్యాలెండరు
ఇనపరి యిరవై ఒకటి
యుగ యుగాల ప్రతిధ్వనించే తేది
లెనిన్ వదిలోయాంలే
నేను నమ్మలేకుండా వున్నాను
జీవించి వున్నవారి హృదయాలలో
వారు శాశ్వతంగా జీవించే వున్నారు
ఎన్నటికీ ప్రకాశిస్తూనే వుంటాడు
ఈ భూగోళంపై అంత మానవజాతివారి
అంతటి దయాళువు గని జన్మించడు
సోవియట్ దేశం అది భూతల స్వర్గం
ప్రతి ఒక్కరి హృదయం
అది వసంతసమాగం
సముద్రం, సరస్సు, పర్వతం, పచ్చిక బయలు
అభివృద్ధిన పూతాన నగరాలు -
సమాగరాలు అన్నీ అందమైనవే
పొలాలలో, వనాలలో, పూవులతోనైనా నీరియాలో
రెడ్ స్క్వేర్‌లో—రెడ్‌స్కోర్ ఎక్కడ వున్నా
ఆ ప్రజలలో లెనిన్ వున్నారు ఉంటాడు
రాత్రింబగళ్ళు తిరిగే శ్రమికుల్లో
భారీ విద్యుత్ తీగలలో
తిరుగుతున్న యంత్రాలలో
పెరుగుతున్న కొజమల్లో
గోధుమ పొలాలలో కోల్దాడి కవితలలో
గులాబి పువ్వులలో ప్రతిబింబం
లెనిన్ రూపం కనిపిస్తూనే వుంది
కల్లోలాలలో పెను తుఫానులలో
పెనుగులాడుతూ లెనిన్ నే తలుస్తూ
లెనిన్ శక్తి సంజాకొంటూ ప్రతిక్షణం
ముందుకు సాగిపోతున్నాడు.
లెనిన్ కమ్యూనిస్టులకు నాయకుడు
పీడితులకు స్నేహితుడు పోరాటంలోనైనా విజయం
ఈ భూగోళంమీద విజయం సాధించుకుంటాడు
సర్వోత్కృష్టమైన కార్మికరాజ్యాన్నిస్థాపించుకుంటాడు
లెనిన్ ఎప్పటికీ లేడు. లెనిన్ వెళ్ళిపోలేదు
అదిగో అంటుంటే లెనిన్‌వడుకొని వున్నాడు
కృషిసేయాలి ప్రకృతినే కూర్చొనివున్నాడు
"జీవిత మాధుర్యం" కథ చదువుతూ వున్నాడి
కమ్తున్న మంచు గాలుల్లో
కొమ్మలు విరిగి యెగిరి పడుతున్నాయి
క్రొత్త చిగుళ్ళు కొంకు
ప్రపంచం యెదుట చూస్తున్నాడి'
భూరమైన మృత్యువును జయించిన
కామరేడ్ లెనిన్ జీవితం.
ప్రతి వానిలో, ప్రతి దానిలో
లెనిన్ ప్రతిబింబం, ప్రతి విత్తం
ప్రతి వాడు సందర్శించుతూనే వున్నాడు

అజరామర మూర్తి!

— శ్రీమతి యలమంచి తాయారు

'విప్లవింగం'నుండి వెలిగింది మహాజ్వాల
విశ్వమంతటా వ్యాపించాయి దాని జ్యోతిర్మయ కిరణాలు
ఎడారులు పుష్పించే - ఎదలు పల్లవించే
మన సమాజ నవోదయం
స్వర్ణయుగానికి శుభోదయం
అదిగో అల్లదిగో ప్రకృతి గర్భంలోని
సమస్త సంపదలకూ మానవులే అధినాథులన్న
నేలతల్లి చిరవాంఛితం తీరింది
మానికోసం దు క్షికోసం
పుడమిపుత్రుల చిరవిజీకణ పలించింది
ఆ చిరసమాగమ మహోదయం
అదిగో అల్లదిగో
అమృతం కురిసినరోజు
శాంతిదేవత తుమిపై వెలసినరోజు
పృథ్వీసూత గుండెల్లో శాంతిపారావతాలు
తమ వల్లని స్వర్గచే పులకించుచేసినరోజు
మంచు పొన్నెలలాంటి ఆ వల్లనినోజు
సామ్యవాద యుద్ధాలకు స్వస్తిపలికినరోజు
శాంతి, స్వాతంత్ర్యం, అభ్యుదయం పుట్టినరోజు
అదిగో అల్లదిగో స్వాతంత్ర్యం, సమభావం, స్నేహం, సౌహార్దం
జాతుల, మతాల, దేశాలమధ్య నవసృష్టికి నాందీగీతం
పలికిన ప్రవక్త లెనిన్
లెనిన్ అజరామరమూర్తి !

వ్లాదిమీర్ లెనిన్

— మాక్సిమ్ గోర్కీ

('జ్ఞాపకాల' నుంచి భాగాలు)

ఆయన చిత్రం వ్రాయాలంటే మహాకష్టం. చేతికిపొలమలు ఎల్లాగో, లెనిన్ బాహ్య ఆకారానికి ఆయన మాటలు అల్లాగ. చెప్పేదానిని తిన్నగా తేట తెల్లంగా చెప్పడం ఆయన స్వభావం.

ఆయన సాధించిన మహావీర కృత్యాలకు కొంతా సరివేషం చూడం. ఈ భూమిమీద సామాజిక న్యాయం కలుగుకుండనే ప్రగాఢ విశ్వాసంతో, మానవజాతి సుఖంకోసం పని చేయడానికై జీవిత సౌఖ్యాలన్నీ విసర్జించిన నిజమైన రష్యను విప్లవకర వీరావిర్భావం స్వార్థత్యాగపూరితమ్ము, నిరాడంబరము, నియమబద్ధమైన జీవితం ఆయనది.

అయిదవ పార్టీ మహా సభలో, లండన్‌లో మొదట మేము కలుసుకొన్నాము...

వ్లాదిమీర్ ఇలిచ్ వేదికమీదకు గబగబా వెళ్ళాడు. 'కామ్రేడ్స్' అన్నాడు. ఆయన పుపన్యాసం బాగుండ లేదనిపించింది మొదట. కాని, ఒక్క నిముషం తర్వాత నేనే కాదు, యావన్మంది తన్మయులై పంటున్నారు. సంక్లిష్టమైన రాజకీయ సమస్యల్ని అంత తక్కగా విడబరచి చెప్పగా వినడం అదే ప్రథమం, అనంతరమైన వక్తృత్వాలను వెలుక్కోడం లేదు. మాటాడే ప్రతి మాటా నృత్యంగానడుస్తాడు. దానిఅర్థంలో తళుకుక పుంటుంది. ఆయన పుపన్యాసం వలన కలిగిన భావాన్ని పాఠకునికి తెలియనపరచడం బహు కష్టం.

మంజేయి కొంచెం ఎత్తి, చేయి జాపి మాట్లాడుతూంటే ప్రతి మాటా తూచి పలుకుతున్నట్లుంది. ప్రత్యర్థుల వ్యాఖ్యలు తోసేసి వానికి జడుపు గ్రామీకవర్గం ఉదారబూర్జువావర్గం తోనో, వారి వెనకనో పోవడం గాక, తన పూర్వంలో తాను ధీరోదాత్తుడు, కర్తవ్యమూ పున్నదని ప్రసిద్ధమైన తన వాదనలను తెలుపుతున్నాడు. ఇదంతా అసాధారణంగా వుంది. లెనిన్ తన మనస్సును గాక, వర్గిత యొక్క అభిప్రాయాన్ని తెలుపుతున్నట్లుంది. ఆయన ఉపన్యాసంలోని సమైక్యత, సమగ్రత, సూటితనం, బలం, అసలవేదికమీద ఆయన కనబడుతున్నప్పుడే - ఒక ఉత్తమ కళాత్మక కృతి: చెప్పవలసినదంతా చెప్పాడు. ఆందులో అనవసరమైనదేమీ లేదు. అలంకారాలు ఏమీలేవు ఏవన్నా ఎక్కడన్నాపున్నా ఎవ్వరూ వానిని గమనించలేదు. ముఖాన రెండు కళ్ళూ, చేతికి అయిదు వ్రేళ్లులాగా చెప్పినవన్నీ అతి సహజంగా. కావలసిన పరిమితిలోనే వున్నాయి.

ఆయనకుముందు మాట్లాడిన మహావక్తలు కన్న చాల కొద్దిసేపే ఆయన మాట్లాడాడు. కాని అది సత్యాన్ని బాగా అర్థపట్టుకుంది, ఇది నా ఒక్కడి అభిప్రాయమేకాదు. నా వెనక ఎవరో హుషారుగా గుసగుస లాడుతున్నారు, "అది, బాగా చెప్పాడు!" అంటున్నారు.

అదీ బాగానేవుంది. ఆయనచేసిన నిష్పక్షపాతం కన్నతేలుగా సాధించినవిలావు. అవిరోధమైన విధముగా తనంతతాపే ప్రకృతి పరిణామం పొందాయి.

* * *

ఒక వ్యక్తినిగూర్చి బద్ధితంగా విలువగట్టగలవాళ్ళు ఆతన్నికంద పనిచేసేవాళ్ళేనని సర్వజన విదితం. లెనిన్ జీవితంలో ఆయనతో పాటు చాలకాలంవున్న ఆయన డ్రైవరగిల్ చెప్పింది:

"లెనిన్ ఒక ప్రత్యేక తరహా మనిషి. అలాంటి వాళ్ళని ఎక్కడా చూడం. ఒక మాటు నేనాయన కారుని నుయాస్కీట్ స్కాయా వీధిగుండా నడుపుతున్నా. దారి రద్దీగా వుంది కారు దెనికన్నా తగులుతుం దేమోనని నెమ్మదిగా తోలుతున్నా. హఠాత్తు గా పొమ్మన్నాడు, మహా అంతోళన పడుతున్నా. లెనిన్ తలుపు తెరుకొని రన్నింగ్ బోర్డు మీదుగా ముందు సీట్లోకి వచ్చాడు. ఏదన్నా తగులుతుందేమోనన